క్లుప్తంగా

ప్రభుత్వ భూమిని కాపాడాలి

జమ్మికుంట: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం పక్కన 467 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ జమ్మికుంట పెసరు బండ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ అక్బర్‌పాషా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. పెసరు బండను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, కొందరు అధికారుల సర్వే వల్ల పట్టా భూమిగా మారే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రిలే దీక్షకు మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్ మద్దతు తెలిపారు.

సమగ్ర నివేదిక అందించాలి

భూ వివాదంపై సమగ్ర నివేదిక అందించాలని హుజూరాబాద్ ఆర్డీవో రమేశ్‌బాబు జమ్మికుంట తహసీల్దార్ రమేశ్‌ను ఆదేశించారు. శుక్రవారం తహసీల్‌ను సందర్శించారు. పాత రికార్డులన్నీ పరిశీలించాలని, గతంలోని కొలతలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ శ్రీరాంశ్యామ్ ఆర్డీవోను కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అనంతరం బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇంటింటా సర్వే చేసి ఓటరు నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ శంకరయ్య,సీనియర్,జూనియర్ అసిస్టెంట్‌లు ,బీఎల్‌వోలు,సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్‌ను డ్రగ్స్‌రహిత జిల్లాగా మారుద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ

శంకరపట్నం: కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని ఏసీపీ శ్రీనివాస్‌జీ పిలుపునిచ్చారు. తాడికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్‌నేరాలు, మత్తుపదార్థాలు-అనర్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్‌కు సంబంధించి ఓటీపీలు వ్యక్తిగత వివరాలు అపరిచితులకు చెప్పొద్దన్నారు. అనంతరం పోలీ‌స్‌శాఖ ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటి, ఎస్సై రవి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

మానకొండూర్‌రూరల్: మండలంలోని పచ్చునూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిపాల ప్రాముఖ్యత, సాధారణ ప్రసవం తదితర అంశాలను సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి వివరించారు. గ్రామానికి చెందిన గోపు సాంబశివరెడ్డి-సునీత పిల్లలకు ఆటబొమ్మలు, నీల రాజయ్య గోడ గడియారం అందజేయగా ఐసీడీఎస్ సిబ్బంది అభినందించారు. పిల్లలకు అక్షర అభ్యాసం, అన్నప్రాసన చేశారు. ఈకార్యక్రమంలో సిబ్బంది జయరాజు, రజిత, రాజేశ్వరి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని రాజాపూర్, అంబాల్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభలు నిర్వహించారు. మండల ప్రత్యేకఅధికారి నాగార్జున హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కవిత, స్రవంతి, వైద్యులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

డీటీఎఫ్ సభ్యత్వ నమోదు



రేకొండలో సభ్యత్వం అందిస్తున్న రాజమౌళి

చిగురుమామిడి: టీచర్లకు రావాల్సిన డీఏలు, పీఆర్‌సీని తక్షణమే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజమౌళి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రేకొండ, గాగిరెడ్డిపల్లి, బొమ్మనపల్లి పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. డీటీఎఫ్ చిగురుమామిడి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని అధ్యక్షుడిగా మునిప్రసాద్, ప్రధానకార్యదర్శిగా రాజ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని అన్నారు. పలు సమస్యల సాధనకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. సీపీఎస్ తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

పట్టించుకునేవారేరి?

- గ్రామాల్లో ప్రబలుతున్న వ్యాధులు
- సర్పంచుల పదవీకాలం ముగియడంతో పడకేసిన పారిశుధ్యం
- కొండాపూర్‌లో విషజ్వరంతో ఒకరి మృతి
- ప్రభుత్వ వైద్య సిబ్బంది అందించే మందులతో తగ్గని జ్వరాలు
- ప్రత్యేకాధికారులున్నా ఫలితం లేదని విమర్శిస్తున్న ప్రజలు



రేకొండలో దోమల నివారణకు ఫాగింగ్



నవాబుపేట్‌లో వైద్యశిబిరం

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నప్పటికీ మలేరియా, డెంగీ, చికున్‌గున్యా బారిన పడుతున్నారు. కొండాపూర్ గ్రామంలో ఈనెల 21న వడియాల లక్ష్మి (50) విషజ్వరంతో మృతి చెందినది. నవాబుపేట్‌లో మర్రి ఐలయ్య డెంగీకి గురికాగా చిగురుమామిడి మెడికల్ ఆఫీసర్ రాజేశ్‌కుమార్ ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేయగా చికిత్స పొంది ప్రస్తుతం తన పని తాను చేసుకుంటున్నాడు. ఒకరికి డెంగీ రావడంతో వైద్య ఆరోగ్యసిబ్బంది అప్రమత్తమై ఈ నెల 5న నవాబుపేట్‌లో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. నవాబుపేట్, రేకొండ, సుందరగిరి గ్రామాల్లో ఫాగింగ్ చేయించారు. మిగతా గ్రామాల్లో ఫాగింగ్ చేయాల్సి ఉంది. మేజర్ గ్రామాల్లో ప్రతి శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు ఇంటింటా తిరిగి నిల్వ నీటిని పారబోయిస్తున్నారు. అయినప్పటికీ దోమల బెడద పెరుగుతూనే ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో పారిశుధ్యం పడకేసిందనే ఆరోపణలున్నాయి. గ్రామానికో ప్రత్యేకాధికారి ఉన్నప్పటికీ ఫలితం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి. ఆశా వర్కర్లు జ్వర బాధితుల వివరాలు నమోదు చేస్తున్నారు. రెండు మూడు రకాల మందులు ఇస్తూ చేతులు దులుపుకోవడంతో నయం కాక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.

పల్లె దవాఖానాల్లో వైద్యుల కొరత

మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండగా దాని పరిధిలో ఎనిమిది ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. రెండు పల్లె దవాఖానాల్లో వైద్యులు లేరు. మరికొన్నింటిల్లో ఏఎన్‌ఎంలు కూడా లేరు. ఎటొచ్చి ఆశ వర్కర్లే ప్రధాన కర్తలుగా మిగిలారు. కొన్ని పల్లె దవాఖానాల్లో వైద్యులున్నప్పటికీ సమయానికి రావడంలేదని పర్యవేక్షించాల్సిన చిగురుమామిడి మెడికల్ ఆఫీసర్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు గ్రామాల ఏఎన్‌ఎంలను ప్రశ్నించగా గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్నవారు అంతగా లేరని, ఉంటే వారిని గుర్తించి వెంటనే మందులిస్తున్నామని బదులిస్తున్నారు. కానీ గ్రామాల్లో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. అపరిశుభ్రంగా ఉన్న వీధులు, శుభ్రంచేయని మురుగుకాల్వల వల్ల దోమలు విజృంభిస్తున్నాయని, ఇప్పటికైనా గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రైడే నిర్వహిస్తున్నాం

మండలంలో జ్వర పీడితులు అంతగా లేరు. ఉన్నా వారికి అప్పటికప్పుడు వైద్యచికిత్స అందిస్తున్నాం. ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రైడే పాటిస్తున్నాం. మూడు గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేశాం. ఆశా వర్కర్లతో ఇంటింటా సర్వే చేయిస్తున్నాం. ఇప్పటి వరకు గ్రామాల్లో పెద్ద ఆరోగ్య సమస్యలేమి లేవు.

– రాజేశ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్, చిగురుమామిడి



మానకొండూర్‌రూరల్: మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లోని మురుగునీరు డ్రైయినేజీలోకి వెళ్లేలా ఇంటి ముందు సిమెంట్ పైపులను ఎత్తులో వేశాడు. దీంతో ఇంటిముందు నుంచే వెళ్లేవారు ప్రమాదాల బారినపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సామ్రాజ్, పంచాయతీ కార్యదర్శి, ఫోన్ నంబర్: 99894 95004

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతీరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి-కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్-కాజీపేట్-సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్-భద్రాచలం రోడ్ టూ బల్లార్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్-కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)- శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)- లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్-సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్-దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్-నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్-బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం మండలస్థాయి క్రీడాపోటీలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ప్రభుత్వం రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మించనుందని, క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. సమావేశంలో ఎంఈవో మధుసూదనాచారి, తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, పీఈటీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సెప్టెంబర్ 3 నుంచి స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వేణుకుమార్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బాబు శ్రీనివాస్ తెలిపారు.

హుజూరాబాద్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడోత్సవాల్లో శుక్రవారం బాలబాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. మొత్తం 48 కబడ్డీ జట్లు పోటీల్లో పాల్గొన్నాయని, క్రీడాకారులు శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారని ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లందకుంట: మండలంలోని సిరిసేడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో శనివారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నామని మండల విద్యాధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాలికల కబడ్డీ ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా ఎంపీడీఓ పుల్లయ్య, ఎంపీఓ రవికుమార్ హాజరై విద్యార్థినులను అభినందించారు.

చొప్పదండి: పట్టణంలోని క్రీడా మైదానంలో ఎస్‌జీఎఫ్ క్రీడలను ఎంఈవో వేణుకుమార్ ప్రారంభించారు. జెడ్పీహెచ్ఎస్ (బాలుర) ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీధర్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కృష్ణ, చంద్రశేఖర్, రాజ్‌కుమార్, అస్మా, స్వప్న పాల్గొన్నారు.

'అధికారులు హాజరవుతలేరు'

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో మండలస్థాయి అధికారులెవరూ పాల్గొనకపోవడంతో దళితులు నిరసన తెలిపారు. రెవెన్యూ అధికారులు తప్పా మిగతా శాఖలకు సంబంధించిన అధికారులు హాజరుకాలేదు. దళితులను ఇతర కులాల కంటే అధికారులే కించపరుస్తున్నారని దళిత, అంబేడ్కర్ సంఘం నాయకులు ఆరోపించారు. ఈ విషయంపై తహసీల్దార్ రమేశ్‌ను వివరణ కోరగా మిగతా శాఖల అధికారులు కలెక్టర్ ప్రోగాంలో ఉన్నారని తెలిపారు. హాజరుకాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో అధికారులు పాల్గొనలేదని అంబేడ్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వంతడ్పుల సతీష్ ఆరోపించారు. అంటరానితనం నిర్మూలనకు నిర్వహిస్తున్న సమావేశానికి ఆయా శాఖల అధికారులు హాజరుకా లేదని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ప్రజల్లో కులమత బేధాలు ఉండకూడదని సూచించారు. సమావేశంలో ఆర్‌ఐ బాలకిషన్, హెడ్‌కానిస్టేబుల్ రమణారెడ్డి, కార్యదర్శి అనిల్, అంబేద్కర్ సంఘం నాయకులు సుంకె అనిల్,హన్మయ్య, అంజయ్య, పెరుమాళ్ల ప్రభాకర్, గంగయ్య, బాబు, లక్ష్మిరాజం, మధు, బాసవేణి నరసయ్య, మహేశ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు, మందులు పంపిణీ



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సంధ్యారాణి

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ పరిధి అబాది జమ్మికుంట ఏరియాలో డాక్టర్ సంధ్యారాణి, మడిపల్లిలో డాక్టర్ సంధ్య, గండ్రపల్లి సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో డాక్టర్ మహోన్నత ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. 300 మందికి పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. జ్వర పీడితుల రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ సదానందం, అరుణ, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్‌ఎంలు సరళ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వావిలాల ప్రభుత్వ యునానీ వైద్యశాల ఆధ్వర్యంలో వృద్ధులకు కోసం వైద్య శిబిరం నిర్వహించి రక్తపోటు, మధుమేహం, కీళ్ల నొప్పులకు మందులు పంపిణీ చేశారు. జిల్లా ప్రోగ్రాం అధికారి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ షబానాఅజీజ్, ఫార్మాసిస్ట్ పావని, వావిలాల స్పెషల్ ఆఫీసర్ నవీన్, ఖాదీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, మేనేజర్ సతీశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● విజయవంతం చేయండి

జమ్మికుంట: ఆర్యవైశ్య వనభోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు ఎలిమిళ్ల రాజేందర్‌ప్రసాద్, జిల్లా యువజన శాఖ మాజీ అధ్యక్షుడు యాద సతీశ్, అవోపా పట్టణ అధ్యక్షుడు నర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో మాట్లాడారు. సెప్టెంబర్ 1న వ్యవసాయ పత్తి మార్కెట్ యార్డులో సామూహిక వన భోజనాల కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో కలిసి రావాలన్నారు.

● హామీల అమలులో ప్రభుత్వం విఫలం

జమ్మికుంట: ఆరుగ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

● హామీలు అమలు చేయాలి

హుజూరాబాద్: పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ అధ్యక్షతన హుజూరాబాద్‌లో శుక్రవారం హుజూరాబాద్, జమ్మికుంట ఏరియా పీడీఎస్‌యూ ముఖ్య సమావేశం నిర్వహించారు. జిల్లా నాయకుడు జిందం ప్రసాద్ మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి కాలయాపన లేకుండా వెంటనే హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు..

● మట్టి విగ్రహాలను పూజిద్దాం

హుజూరాబాద్: మట్టి గణేశ్ విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ కోరారు. శుక్రవారం పట్టణంలో మాట్లాడారు.

● భారీ వృక్షం తొలగింపు

గంగాధర: కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారి గంగాధర మండలం ఇస్లాంపూర్ గ్రామ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న భారీ వృక్షాన్ని శుక్రవారం పోలీసులు గ్రామస్తుల సహకారంతో తొలిగించారు. రహదారి పక్కనే ఉన్న భారీ వృక్షం రోడ్డుమీద పడిపోయేలా ఉందని వాహనదారులు, ప్రయాణికులు, స్థానికుల విజ్ఞప్తి మేరకు తొలగించామని అధికారులు తెలియజేశారు.

● వైద్యాధికారికి సన్మానం

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారిగా నివేదిత ఇటీవల బాధ్యతలు చేపట్టారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

వరలక్ష్మీపూజ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీపూజ నిర్వహించారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

● లింగాపూర్‌లో డ్రై డే

శంకరపట్నం: మండలంలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం డ్రైడే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారి ఇంటి పరిసరాలను పరిశీలించారు. నిల్వ నీటిని పారబోయించారు. దోమలు వ్యాప్తి చెందకుండా శుభ్రత పాటించాలని వైద్యాధికారి శ్రావణ్ సూచించారు. ఎంపీవో ప్రభాకర్, ఏఈ మొగిళి, సిబ్బంది ఉన్నారు.

● ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గొబ్బెట తిరుపతి, కోఆర్డినేటర్ పోరెడ్డి హరీశ్, గట్టు కోమల, తాళ్లపల్లి అజయ్ పాల్గొన్నారు.

● రెండు బైక్‌లు ఢీ: ఒకరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌లో శుక్రవారం రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. హుజూరాబాద్ మండలం కందుగులకు యువకుడు బైక్‌పై మొలంగూర్ క్రాస్‌రోడ్డు నుంచి వెళ్తూ మరో బైక్‌పై వెళ్తున్న మొలంగూర్ కు చెందిన గాజుల నారాయణను ఢీకొట్టాడు. గాయాలపాలైన నారాయణను ఆస్పత్రికి తరలించారు.

వాటర్‌ప్లాంటు ప్రారంభం

చొప్పదండి: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంతోష్‌నగర్‌లో సైడ్‌డ్రైన్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ, వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ రాజేందర్, మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్ కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్యగౌడ్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

రామడుగు: మండల కేంద్రంలోని రైతువేదికలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన 283 మందికి రూ.71 లక్షల చెక్కులు పంపిణీ చేశామన్నారు. పేదల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, ఎంపీడీవో రాజేశ్వరి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, మాజీ ఎంపీపీలు హరీశ్, నర్సింగరావు, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్యప్రసన్న, మండల అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మాజీ ఎంపీ పరామర్శ



నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్

తిమ్మాపూర్: మండలంలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఇనుకొండ జితేందర్‌రెడ్డి తండ్రి వెంకట్‌రామిరెడ్డి ఇటీవల మృతి చెందగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, పాశం అశోక్‌రెడ్డి ఉన్నారు.



పుష్పగుచ్ఛం అందిస్తున్న వినోద్‌కుమార్

రామడుగు: బీఆర్ఎస్ రామడుగు మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి కూతురు వివాహం ఇటీవల జరిగింది. బోయినపల్లి నూతన దంపతులు స్వాతిరెడ్డిచంద్రప్రకాశ్‌రెడ్డిని ఆశీర్వదించారు. మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, రామడుగు సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, గంగాధర సింగిల్ విండో చైర్మన్ బాలాగౌడ్, నాగరాజు, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కానీ రైతుల వివరాలు నమోదు



జమ్మికుంట: దరఖాస్తు స్వీకరణలో డీఏవో భాగ్యలక్ష్మి

రామడుగు: మండలంలోని గ్రామాలలో శుక్రవారం వ్యవసాయాధికారులు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ కార్యక్రమం ప్రారంభించారు. గంగాధర ఏడీఏ ప్రియదర్శిని మాట్లాడుతూ, రూ.రెండు లక్షల రుణమాఫీకి అర్హత ఉన్న రైతులు పూర్తి వివరాలు అందజేయాలని సూచించారు.

చిగురుమామిడి: రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దని ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లో కుటుంబ సభ్యుల వివరాలు అప్‌లోడ్ చేస్తున్నామని మానకొండూర్ డివిజన్ ఏడీఏ శ్రీధర్ తెలిపారు. మండలంలోని ముదిమాణిక్యం రైతువేదికలో మాట్లాడారు. ఏఓ రాజులునాయుడు మాట్లాడుతూ.. గ్రామంలో అర్హులైన 61 మంది రైతుల వివరాలు అప్‌లోడ్ చేశామన్నారు.

శంకరపట్నం: మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. కేశవపట్నం రైతువేదికలో రైతులు అధికారలకు వివరాలు అందించారు.

ఇల్లందకుంట: రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. మండలంలోని వంతడ్పుల రెవెన్యూ పరిధిలో క్షేత్రపర్యటన చేశారు.

జమ్మికుంట: మండలంలోని సైదాబాద్ గ్రామంలో రుణమాఫీ కానీ రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. ఆన్‌లైన్ నమోదు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల వారీగా నమోదు తెలియజేశారు. ఆగస్టు 31న బిజిగిరిషరీఫ్,పాపయ్యపల్లి, సెప్టెంబర్ 2న నాగంపేట,సాయంపేట, 3న అకుంషాపూర్, మడిపల్లి, 5న గండ్రపల్లి, శంభునిపల్లి, తనుగుల ,6న కోరపల్లి, వెంకటేశ్వరపల్లి, 9న పాపక్కపల్లి, వావిలాల,10న నాగారం, నగురం, 11న విలాసాగర్, 12న మున్సిపల్, ధర్మారంలో రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తామని ఏవో ఖాదర్ హుస్సేన్ తెలిపారు.



శంకరపట్నం: కేశవపట్నం రైతువేదికలో..



రామడుగులో ఏడీఏ ప్రియదర్శిని